తేలిన చువ్వలు.. కూలిన గోడలు

ప్రమాదకరంగా 'మూసీ' వంతెనలు

- ఇరుకు వంతెనలపై ప్రయాణం ఇబ్బందిగా ఉందంటున్న ప్రజలు
- మరమ్మతులు చేయించాలని విజ్ఞప్తి



కొత్తపేట వద్ద మూసీకుడి కాల్వపై రెండు వైపులా కూలిపోయిన రక్షణ గోడలు

కేతేపల్లి : మూసీ ప్రాజెక్టు కుడికాల్వపై నిర్మించిన వంతెనలు శిథిలావస్థకు చేరుకున్నాయి. అవి ఎప్పుడు కూలి ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మూసీ ప్రాజెక్టు నుంచి కేతేపల్లి, తిప్పర్తి, వేములపల్లి, మాడుగులపల్లి మండలాల్లోని 42గ్రామాల మీదుగా కుడి కాలువ వెళ్తుంది. మూసీ ఆయకట్టులోని అన్ని గ్రామాల్లో కూడా మూసీ కుడి కాల్వను దాటి అవతల వైపునకు వెళ్లేందుకు వంతెనలు నిర్మించారు. మూసీ ప్రాజెక్టు నుంచి చివరి ఆయకట్టు గ్రామం వరకు దాదాపు 36కు పైగా వంతెనలు ఉన్నాయి. ఈ గ్రామాలకు వెళ్లే ఆర్టీసీ బస్సులు, ఆటోలు తదితర వాహనాలు ఈ ఇరుకు వంతెనల నుంచే వెళ్తుంటాయి. ముఖ్యంగా వ్యవసాయ పనుల నిమిత్తం ట్రాక్టర్లు, ఎడ్ల బండ్లు, ఒకేసారి ఈ వంతెన పైకి రావాల్సి వచ్చినపుడు తీవ్ర ఇబ్బంది ఎదురవుతుంది. కాలక్రమేణా ఆయకట్టు గ్రామాల్లో కాలువకు రెండు వైపులా నివాస గృహాలు, పాఠశాలలు, వైద్యశాలలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెలిశాయి.

ఇరుకుగా వంతెనలు

ప్రాజెక్టు నిర్మాణ సమయంలో దాదాపు 60 ఏళ్ల క్రితం అప్పటి అవసరాలకు అనుగుణంగా నిర్మించారు. నిర్మాణ సమయంలో ఆయా వంతెనలకు రక్షణ గోడలు, ఇనుప పైపులతో రేయిలింగ్ ఉండేది. కాలక్రమేణా కొన్నింటికి ఇరువైపులా రక్షణ గోడలు కూలిపోయాయి. కొన్నిచోట్ల స్లాబుకు రంధ్రాలు పడి ఇనుప చువ్వలు బైటకు తేలాయి. పలుచోట్ల రక్షణ గోడలుగా ఏర్పాటు చేసిన ఇనుప కడ్డీలు చోరీకి గురయ్యాయి. ఈవంతెనలు కేవలం ఒకే వాహనం మాత్రమే పట్టేంత వెడల్పు ఉన్నాయి. వంతెనలు ఇరుకుగా ఉండటంతో ఎదురెదురుగా రెండు వాహనాలు ఒకేసారి వంతెన పైకి వచ్చినప్పుడు ఇబ్బంది అవుతోంది. ఈవంతెనలపై నుంచి వెళ్లే ట్రాక్టర్లు, ఆటోలు కాల్వలో పడిన సంఘటనలు ఉన్నాయి. మూసీ కాల్వల ఆధునీకరణ పనులకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.60 కోట్లు మంజూరు చేసినా అందులో పాత వంతెనలకు మరమ్మతులు, కొత్త వంతెనల నిర్మాణాలకు అవకాశం కల్పించలేదు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి మూసీ కాల్వపై ఉన్న వంతెనలకు తాత్కాలిక ప్రాతిపదికనైనా మరమ్మతులు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

రక్షణ గోడలు నిర్మించాలి



60ఏళ్ల క్రితం నిర్మించిన వంతెనలు పూర్తిగా శిథిలావస్థకు చేరుకొని వరద తాకిడికి కంపిస్తున్నాయి. కాల్వలో నీటి ప్రవాహం ఉధృతంగా ఉన్నపుడు ఇరుకు వంతెన పైనుంచి వెళ్లాలంటే భయమేస్తుంది. వంతెనలకు ఇరువైపులా రక్షణ గోడలు నిర్మించాలి.

– భద్రయ్య, కొత్తపేట

రాత్రి పూట ప్రమాదాలు



మా గ్రామం వద్ద ఉన్న ఇరుకు వంతెనలపై ప్రయాణించడం ఇబ్బందిగా ఉంది. రాత్రి పూట అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. వ్యవసాయ పనులకు ట్రాక్టర్లు, ఎడ్లబండ్లు ఈ వంతెనల పైనుంచే వెళ్తుంటాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళనగా ఉంది.

– పదాల లింగయ్య, కేతేపల్లి

క్లుప్తంగా

కేజీబీవీ ప్రిన్సిపాల్‌కు ప్రశంసలు



ప్రశంస పత్రం అందుకుంటున్న చండూరు కేజీబీవీ ప్రిన్సిపాల్ మంజుల

చండూరు : ఇంటర్‌లో వంద శాతం ఉత్తీర్ణతకు కృషిచేసిన చండూరు కేజీబీవీ ప్రిన్సిపాల్ చెట్టిపల్లి మంజులను తెలంగాణ విద్యాశాఖ కార్యదర్శి బుర్ర వెంకటేశం ప్రశంసించారు. ఈ మేరకు గురువారం రాత్రి హైదరాబాద్‌లో ఆమెకు ప్రశంస పత్రం అందేశారు. ప్రిన్సిపాల్‌ను కేజీబీవీ అధ్యాపక బృందం అభినందించింది.

బకాయిలు విడుదల చేయాలని వినతి

నల్లగొండ టౌన్ : బీసీ విద్యార్థుల పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ, జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు కోరారు. ఈ మేరకు శుక్రవారం వారు బీసీ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ బిల్లుల కారణంగా సంక్షేమాధికారులు విద్యార్థులకు సౌకర్యాలు కల్పించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

సినీ కవి ఆత్రేయకు నివాళి

రామగిరి(నల్లగొండ): సిలివేరు సాహితీ సేవా కళాపీఠం ఆధ్వర్యంలో శుక్రవారం సినీ కవి ఆత్రేయకు నివాళులర్పించారు. నల్లగొండలోని ఎన్జీ కళాశాలలో నిర్వహించిన ఆత్రేయ వర్ధంతి కార్యక్రమంలో కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు సిలివేరు లింగమూర్తి, కవులు అలుగువెల్లి లింగారెడ్డి, కంచర్ల నరసింహారెడ్డి, బోధనం సుధాకర్ రెడ్డి, మారేపల్లి శేషారెడ్డి, గానూతల సత్యనారాయణ రెడ్డి, మండడి శంకర్ రెడ్డి, బుజ్జిని రామేశ్వర్, డాక్టర్ తోట నరసింహ, దేవదానం పాల్గొన్నారు.

నూతన టైం టేబుల్‌ను ఉపసంహరించుకోవాలి

నకిరేకల్ : ఉమ్మడి గురుకులాల నూతన టైం టేబుల్‌ను ఉప సంహరించుకోవాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేషం కోరారు. నకిరేకల్‌లోని సాంఘిక సంక్షేమ శాఖ, మైనార్టీ గురుకుల పాఠశాలల్లో శుక్రవారం చేపట్టిన ఆ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్‌రెడ్డి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నర్సింహమూర్తి, శ్రీనివాస్, మధు, బొజ్జ వేణుగోపాల్, లింగాల నగేష్, రమేష్, రాజేందర్‌రెడ్డి, శ్రీనివాసాచారి,జయసాగర్ పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ

నల్లగొండ రూరల్ : బలహీన వార్గల అభ్యున్నతికి ఎంపీ ఆర్ కృష్ణయ్య ఎనలేని పోరాటం చేస్తున్నారని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఐతగోని జనార్దన్ గౌడ్ అన్నారు.ఆర్ కృష్ణయ్య జన్మదినం సందర్భంగా పట్టణంలోని వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షుడు కర్నాటి యాదగిరి, నరేష్ గౌడ్, యాదగిరి, రామన్న, సతీష్, రాజు పాల్గొన్నారు.

ఐలమ్మ పేరు పెట్టడం హర్షణీయం

నకిరేకల్ : హైదరాబాద్‌లోని కోఠి మహిళ యూనివర్సిటీకి ప్రభుత్వం చాకలి ఐలమ్మ పేరు పెట్టడం హర్షణీయమని తెలంగాణ ఉద్యమ కారుడు ,చాకలి ఐలమ్మ సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ పగిళ్ల సందీప్ అన్నారు. నకిరేకల్‌లో శుక్రవారం చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఆయన పూల మాల వేసి నివాళులర్పించారు.

చిన్నారులకు వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ నరేష్

చిట్యాల: పోషణలోపం గల చిన్నారులకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం చిట్యాలలోని ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్‌లు సత్య నరేష్, వెంకటేశ్వర్లు ప్రత్యేక వైద్య పరీక్షలు చేశారు. ఐదేళ్లలోపు గల చిన్నారుల్లో వయస్సుకు, ఎత్తుకు తగిన బరువు లేకపోయిన వారిని గుర్తించి ఈ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలను చిన్నారులకు అందించాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రోజా, సునిత, హెల్త్ సూపర్‌వైజర్ వెంకటరమణ, శ్రీనివాస్, హెచ్ఎం రేవతి పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన

శాలిగౌరారం: మండలంలోని రామగిరి అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ్ మాసోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీడీఎస్ సూపర్‌వైజర్ భవాని హాజరై పౌష్టికాహారం వల్ల కలిగే ప్రయోజనాల గురించి గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ యల్లమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- డీఈఓ భిక్షపతి



నార్కట్‌పల్లి : సిబ్బందికి సూచనలు ఇస్తున్న డీఈఓ

కట్టంగూర్, నార్కట్‌పల్లి: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డీఈఓ భిక్షపతి అన్నారు. శుక్రవారం ఆయన కట్టంగూర్‌లోని కేజీబీవీ, నార్కట్‌పల్లి మండలం బి.వెల్లంలలోని జెడ్పీహెచ్ఎస్‌ను తనిఖీ చేశారు. పలు రికార్డులు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కట్టంగూర్‌లో వస్తువుల నాణ్యత, కొనుగోలు విధానంపై బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ క్లబ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆయన వెంట కట్టంగూర్ కేజీబీవీ ఎస్ఓ నీలాంబరి, బి.వెల్లంల హైస్కూల్ ఇన్‌చార్జి హెచ్ఎం నరేష్ ఉన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల డిమాండ్లు నెరవేర్చాలి

నల్లగొండ టూటౌన్ : రిటైర్డ్ ఉద్యోగుల డిమాండ్లు నెరవేర్చాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నూకల జగదీష్‌చంద్ర, పందిరి శ్యాం సుందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం పోస్టల్ సూపరిండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు బాణాల పరిపూర్ణచారి, కుకుడాల గోవర్ధన్, ఎండీ. అబ్దుల్ ఖాదర్, వనం శ్రీవాణి, వాడపల్లి రమేష్, భిక్షమయ్య, కౌసల్య పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంఈఓ నాగయ్య

కనగల్ : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని ఎంఈఓ తరి రాములు అన్నారు. శుక్రవారం కనగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో కబడ్డీ, వాలీబాల్, కోకో క్రీడలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చదువుల్లో కూడా చురుకుగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు వెంకట్రాం రెడ్డి, ధనమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

కేతేపల్లి: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కేతేపల్లి ఎంఈఓ నాగయ్య సూచించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కేతేపల్లిలోని డీపాల్ పాఠశాల ఆవరణలో నిర్వహించిన మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారులు ఎ.రాజేంద్ర ప్రసాద్, లాజరస్, కొత్తపేట పాఠశాల హెచ్ఎం రాధాక్రిష్ణామాచార్యులు, పీడీలు పి.హరిత, లక్ష్మి, నాగయ్య, బంటు రవి, నరేష్ పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన క్రీడాకారులకు అభినందన

నకిరేకల్ : నకిరేకల్‌లోని జెడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీల్లో స్థానిక ఏవీఎం ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. వివిధ విభాగాల్లో 35మంది ఎంపికయ్యారు. వీరాంతా ఆ విద్యాసంస్థల అధినేత కందాల పాపిరెడ్డితో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే వేముల వీరేశంను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది కందాల శ్రీకాంత్‌రెడ్డి, నిమ్మల శంకర్‌గౌడ్ జితేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

సీఎం సహాయ నిధికింద మంజూరైన చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే వీరేశం లబ్ధిదారుల కుటుంబాలకు అందజేశారు. కార్యక్రమంలో మాద యాదగిరి, వెంకన్న,కొండయ్య తదితరులు ఉన్నారు.

ఉత్తమ అధ్యాపకులకు ఘన సన్మానం



ఉత్తమ అధ్యాపకులను సన్మానిస్తున్న ఎన్జీ కళాశాల స్టాఫ్ క్లబ్ సభ్యులు

రామగిరి(నల్లగొండ): రాష్ట్ర ఉత్తమ అధ్యాపకులుగా అవార్డు పొందిన నల్లగొండ ఎన్జీ కళాశాల కామర్స్ అధ్యాపకుడు డాక్టర్ ర్యాక శ్రీధర్, కెమిస్ట్రీ అధ్యాపకుడు డాక్టర్ అనిల్ కుమార్‌ను శుక్రవారం కళాశాల స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం పరిధిలో ఎన్జీ కళాశాలకు చెందిన ఇద్దరు అధ్యాపకులకు రాష్ట్ర అవార్డులు రావడం కళాశాలకు గర్వకారణమన్నారు. అవార్డులు మరింత బాధ్యతను పెంచుతాయన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పరంగి రవికుమార్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రసన్న కుమార్, అధ్యాపకులు డాక్టర్ మునిస్వామి, డాక్టర్ జలీల్, డాక్టర్ నాగరాజు, డాక్టర్ అనిల్ కుమార్ బొజ్జ, మల్లేశం తదితరులు అవార్డుగ్రహీతల సేవలను కొనియాడారు. కార్యక్రమంలో స్టాఫ్ క్లబ్ కార్యదర్శి డాక్టర్ జి.భాగ్య లక్ష్మి, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ డాక్టర్ వెల్దండి శ్రీధర్, చరిత్ర అధ్యాపకులు కోటయ్య తదితరులు పాల్గొన్నారు

ఇన్‌చార్జ్ ఎంపీఓగా చలపతి

కట్టంగూర్ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న చింతమల్ల చలపతిని కట్టంగూర్ మండల ఇన్‌చార్జ్ ఎంపీఓగా నియమిస్తూ కలెక్టర్ శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుతం పనిచేస్తున్న ఎంపీఓ సన్ని అబ్రహం దీర్ఘకాలిక సెలవుపై వెళ్లటంతో చలపతికి బాధ్యతలు అప్పగించారు.

పీహెచ్‌సీలో అందుబాటులో లేని వైద్యులు

- వైద్యం అందక జ్వర పీడితురాలి అవస్థలు

శాలిగౌరారం: పీహెచ్‌సీలో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో ఓ జ్వరపీడితురాలు తీవ్ర అవస్థలు పడింది. శాలిగౌరారం మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. శాలిగౌరారం గ్రామ పంచాయతీ పరిధిలోని మార్కెట్ కాలనీకి చెందిన కంది మౌనిక నాలుగు రోజులుగా జ్వరంతో బాధపడుతూ మధ్యాహ్నం స్థానిక పీహెచ్‌సీకి కుటుంబ సభ్యులతో కలిసి వచ్చింది. పీహెచ్‌సీలో ఫార్మసిస్టు మినహా సిబ్బంది అందుబాటులో లేరు. సుమారు రెండు గంటల పాటు వేచి చూసినా వైద్య సిబ్బంది రాకపోవడంతో 108 సిబ్బంది ప్రాథమిక వైద్యం అందించారు. అయినా, బాధితురాలి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు నకిరేకల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి వైద్యం అందించారు. పీహెచ్‌సీ సిబ్బంది పనితీరుపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

బ్రెయిన్‌స్ట్రోక్‌తో రైతు మృతి

శాలిగౌరారం: బ్రెయిన్‌స్ట్రోక్‌తో రైతు మృతిచెందాడు.శాలిగౌరారం మండలం చిత్తలూరు గ్రామంలో గురువారం రాత్రి చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఎర్ర భిక్షం(44) వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని సాకుతున్నాడు. రోజువారీ మాదిరిగానే బుధవారం వ్యవసాయ భూమివద్దకు వెళ్లి వచ్చిన భిక్షం ఇంటికి రాగానే స్పృహతప్పి పడిపోయాడు.కుటుంబ సభ్యులు అతడిని తొలుత సూర్యాపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి, అక్కడి నుంచి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా వైద్యులు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చినట్లు నిర్ధారించారు. భిక్షం అక్కడే చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతిచెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు నాయకులు కోరారు.

మాదక ద్రవ్యాలు, మద్యానికి దూరంగా ఉండాలి



మునుగోడు : మాట్లాడుతున్న సీఐ వెంకటయ్య

మునుగోడు: ఆరోగ్యానికి హాని కలిగించే మాదకద్రవ్యాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని చండూరు సీఐ వెంకటయ్య సూచించారు. మునుగోడు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు ముచ్చపోతుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలను నిర్మూలించడంతో పాటు బెల్టు దుకాణాలను మూసివేయాలని కోరుతూ శుక్రవారం మునుగోడులో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో విద్యార్థుల చేత మానవహారం ఏర్పాటు చేయించారు. మాదక ద్రవ్యాలు, మద్యం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ వెంకటేశ్వర్లు, జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం రవీందర్, మాజీ ఎంపీపీలు కర్నాటి స్వామి, పోలగోని సత్యం గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, నాయకులు భీమనపల్లి సైదులు, మాజీ సర్పంచ్‌లు మిర్యాల వెంకన్న, జాల వెంకన్న, శ్రీను పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

తిప్పర్తి : మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహరించాలని ఎంఈఓ అరుంధతి కోరారు. మాదకద్రవ్యాల నిర్మూలనపై పోలీస్ కళాజాతా బృందం ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పాల్గొని మాట్లాడారు. మత్తు జోలికి వెళ్లకుండా తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. తిప్పర్తి ఏఎస్‌ఐ మిర్యాల దుర్గారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హెచ్ఎం నర్సింహ నాయక్, హెడ్ కానిస్టేబుల్ రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలి



సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న శివకృష్ణ

కేతేపల్లి: కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని బీజేపీ జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ పార్టీ కార్యకర్తలను కోరారు. శుక్రవారం కేతేపల్లిలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సభ్యత్వ నమోదులో జిల్లాలో కేతేపల్లి మండలాన్ని అగ్రస్థానంలో నిలపాలని సూచించారు.బీజేపీ మండల అధ్యక్షుడు రాచకొండ గోపి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మండల వెంకన్న, నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, రాచకొండ శ్రీనివాస్, మధుకర్‌రెడ్డి, అనిత, నర్సింహాచారి, సీహెచ్.జానయ్య, సతీష్, పిట్టల వెంకట్, పగిళ్ల దామోదర్ పాల్గొన్నారు.

బీజేపీని బలోపేతం చేయాలి

నకిరేకల్ : బీజేపీ బలోపేతానికి కృషిచేయాలని ఆ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి నకిరేకంటి మొగిలయ్య, సభ్యత్వ నమోదు జిల్లా ప్రముఖ్ కంచర్ల విద్యాసాగర్‌రెడ్డి కోరారు. నకిరేకల్ మండలం తాటికల్ గ్రామంలో శుక్రవారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్య క్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు యానాల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు గుడుగుంట్ల సాయన్న, కొండేటి శ్రీను, చనగాని రాములు, బండ మీది శ్రీకాంత్, ఉప్పల నాగరాజు, దుదిమెట్ల లింగన్న, అమర్నాథ్, సైదులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కోమటిరెడ్డిని కలిసిన వడ్డెర సంఘం నాయకులు



హైదరాబాద్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో వడ్డెర సంఘం నాయకులు

నల్లగొండ : నల్లగొండ ఉమ్మడి జిల్లా వడ్డెర సంఘం నూతన కమిటీ నాయకులు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని శుక్రవారం హైదరాబాద్‌లో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అలకుంట్ల మోహన్ బాబుతోపాటు సంఘం నాయకులు బొంత వెంకటయ్య, సూర మహేష్, సూర లింగరాజు తదితరులు ఉన్నారు.



నల్లగొండ : శాంతినగర్‌లో కుంకుమపూజ నిర్వహిస్తున్న మహిళలు



నల్లగొండ : రామకోటిస్థూప ఆలయంలో పూజ చేస్తున్న భక్తులు



నల్లగొండ : మహాలక్ష్మి అపార్ట్‌మెంట్‌లో కుంకుమ పూజలు



కేతేపల్లిలో పూజలు చేస్తున్న మహిళలు



నల్లగొండ : విద్యానగర్ కాలనీలో..



కట్టంగూర్ : పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీరేశం



నార్కట్‌పల్లి : పూజల్లో పాల్గొన్న భక్తులు



నల్లగొండ : భాగ్యనగర్ కాలనీలో పూజలు చేస్తున్న భక్తులు



నల్లగొండ: అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న డీఎస్పీ శివరాంరెడ్డి

'ఏచూరి' మృతి ఉద్యమాలకు తీరని లోటు



నల్లగొండలో ఏచూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

సాక్షి నెట్‌వర్క్ : సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి ఉద్యమాలకు తీరని లోటని ఆ పార్టీ నాయకులు అన్నారు. ఏచూరి మృతికి శుక్రవారం నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోకవర్గాలోని ఆయా మండలాల్లో సీపీఎం నాయకులు తీవ్ర సంతాపం ప్రకటించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడుతూ ఆశయ సాధనకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో సీపీఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కేతేపల్లిలో..